ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025
5
అల్లూరి సీతారామరాజు



లంబసింగి ఘాట్ రోడ్డులో కూలిన భారీ వృక్షం

ప్రజాశక్తి-చింతపల్లి : మండలంలోని లంబసింగి ఘాట్ రోడ్డులో శుక్రవారం ఉదయం భారీ వృక్షం కూలి రహదారికి అడ్డంగా పడింది. వర్షాల కారణంగా మట్టి నానిపోయి చెట్టు వేరులతో సహా కూలిపోయింది. దీంతో చింతపల్లి-నర్సీపట్నం మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు రెండు వైపులా ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న చింతపల్లి పోలీసు, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని గొడ్డళ్లు, రంపాలతో కోసి చెట్టును తొలగించారు. దాదాపు రెండు గంటల శ్రమించి చెట్టును పూర్తిగా తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరించబడింది.



కూలిన వృక్షం

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

›› కలెక్టర్ దినేష్ కుమార్ ›› ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లాలో అన్ని రంగాల్లో గిరిజనుల సంక్షేమానికి అభివద్ధికి కార్యాచరణ ప్రణాళికలతో వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. స్థానిక తలార్‌సింగి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రగతి సాదనలో అల్లూరి జిల్లాలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను చేరుకొనుటకు జిల్లా స్థాయిలో ఒకటి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మూడు విజన్ మోనిటరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పి 4 అనే విధానాన్ని ద్వారా జిల్లాలో 92.214 అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని మార్గదదర్శులతో అనుసందానం చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు మన జిల్లాలో 21,613 కుటుంబాలను 769 మార్గదర్శకులు దత్తత స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన 1,01,170 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లోకి రూ. 212.21 కోట్ల మొత్తాన్ని జమ చేసినట్లు తెలిపారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అభివృద్ధి కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 327.5 హెక్టార్ల విస్తీర్ణంలో అవకాడో, లిచ్చి, పైనాపిల్, స్ట్రాబెర్రీ వంటి వివిద ఉద్యాన పంటలు విస్తరణకు రూ.114.12 లక్షల వ్యయంతో పండ్లతోటలు పెంపకం చేపట్టడం జరిగిందన్నారు. పి.ఎం జన్ మాన్ పథకం కింద 146 రహదారి పనులను 424.09 కి.మీ. పొడవున రూ.393.42 కోట్ల అంచనాతో మంజూరు చేశామన్నారు. ఇందులో 2 పనులు పూర్తికాగా, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని. ఈ పనులతో పాటు మరో 51రహదారి పనులను 115.94 కి.మీ.పొడవున రూ.115.46కోట్ల అంచనా వ్యయంతో డిపిఆర్ ఆమోదం కొరకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, 23 వంతెన పనులను రూ.79.98 కోట్ల అంచనాతో డిపిఆర్ సిద్ధం చేసి ఆమోదంకు పంపామన్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద 2024-2025 లో మిగిలిన 30 పనులను 175.93 కి.మీ. పొడవున రూ.179.70 కోట్ల అంచనాతో మంజూరు అయ్యాయని, వాటిలో 6 పనులు పూర్తికాగా, మరో 14 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద 2 లక్షల 64 వేల 766 ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని 96 వేల 361 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు



జెండా వందనం చేస్తున్న కలెక్టర్

ఆసక్తికరంగా స్టాల్స్

రాష్ట్ర ప్రభుత్వ అబివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఏర్పాటు చేసిన స్టాల్స్ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. అటవీ శాఖ ప్రథమ స్థానంలో, కాఫీ బోర్డు ద్వితీయ స్థానం, డి ఆర్ డి ఏ వెలుగు స్టాల్ కు తృ తీయ స్థానం లభించింది. వేడుకలలో 10 శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేసాయి. జిల్లా వైద్యారోగ్యశాఖ, గంజాయి నిర్మూలనపై పోలీస్, ఐసిడి ఎస్, సెరీకల్చర్, జిసిసి, విడివికె, డి ఆర్ డి ఏ, జిల్లా సర్వజన ఆసుపత్రి, కాఫీ బోర్డు, అటవీ శాఖలు స్టాల్స్ను ఏర్పాటు చేసాయి. మార్చ్ ఫాస్ట్‌లో తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం హుకుంపేట కెజిబివి పాఠశాల విద్యార్థులు ద్వితీయ, పాడేరు ఇంగ్లీషు మీడియ పాఠశాల విద్యార్థులు తృ తీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజె అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డి.ఎస్ఓ సందీప్ రెడ్డి, డిఆర్ఓ కె.పద్మలత, ఎస్డీని ఎం.వి. లోకేష్ కుమార్ పాల్గొన్నారు.

పాడేరు: కలెక్టరేట్లో జరిగిన వేడుకలకు జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అల్లూరి సీతారామ రాజు విగ్రహనికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మాలత ఉన్నారు.



చింతూరులో జెండా వందనం చేస్తున్న పిఓ

ఐటిడిఎ కారాల్యయాల్లో జెండా పండగ

చింతూరు: స్వతంత్ర దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం చింతూరు ఐటిడిఎ పిఓ అపూర్వభరత్ జాతీయ జెండాను కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం స్వతంత్ర పోరాట కాలంలో జీవించిన వీఆర్‌పురం గ్రామానికి చెందిన పత్తిపాక గ్రామస్తుడు శ్యామల వెంకటరామయ్యకు సన్మానించినారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా, ఎపిఓ జనార్దన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య, వైద్యులు కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్వాతంత్ర సమరయోధులను స్మరించుకునే బాధ్యత అందరిపై ఉందని పిఓ కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఎ కార్యాలయ ప్రాంగణంలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి అంతా కలసికట్టుగా కృషి చేయాలన్నారు. వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రంప చోడవరంలో జెండా వందనం చేస్తున్న పిఓ

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన



వైద్య ఆరోగ్యశాఖ శకటం ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల అలరించాయి. ప్రదర్శనలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి, పాడేరు కెజిబివి పాఠశాల ద్వితీయ బహుమతి లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. హుకుంపేట కెజిబివి పాఠశాల, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల, పాడేరు కెజిబివి పాఠశాల శ్రీనృత్యాంజలి మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేసారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, ఉద్యాన శకటానికి మొదటిస్థానం, గృహ నిర్మాణ శాఖ, ఎపి ఇపిడిసి ఎల్ శకటాలకు ద్వితీయ స్థానం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ స్థానంలో నిలిచాయి.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎం.ఎ.బేబీ, జాన్ బ్రిట్టాస్ పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విఆర్.పురం: మండలంలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత ముంపు ప్రాంతాల్లో ఆగస్టు 17వ తేదీన సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, రాజ్యసభ సభ్యులు జాన్‌బ్రిట్టాస్ పర్యటిస్తున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు పిలుపునిచ్చారు. తెల్లవారిగూడెంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు అభివృద్ధికి చాలా దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం కలసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. 17న రామవరంలో జరిగే బహిరంగసభకు అంతా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కమ్మ చిచ్చు, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

-కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - పాడేరు : స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో పాడేరు, అరకు వ్యాలీ ఉచితబస్సు సర్వీసును విజయనగరం రీజన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ముంచంగిపుట్టు మండలం కుమడబి బూసిపుట్టు బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బార్దర్ జానపద కళాకారుల చైర్మన్ వంపూరి గంగులయ్య, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ట్రైకార్ డైరెక్టర్ కష్ణారావు, ఆర్టీసీ డిఎం టి ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం : స్త్రీ శక్తి సర్వీసును రంపచోడ ఎమ్మెల్యే మిరియాల శిరీష ఐటిడిఎ కట్టా సింహాచలం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచితబస్సు సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిన్నంబాబు రమేష్, నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ సర్వీసు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

నూరు శాతం రిజర్వేషన్‌పై
ప్రభుత్వం కాలయాపన తగదు

-సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

ప్రజాశక్తి-అరకులోయ: ఏజెన్సీ ప్రాంతంలో ఐదువేల టీచర్ పోస్టులు స్థానిక ఆదివాసులు కోల్పోతున్నారని, నూరు శాతం రిజర్వేషన్ కల్పించడంపై ప్రభుత్వం కాలయాపన చేయడంతో ఆదివాసి యువతకు అన్యాయం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స తెలిపారు. అరకులోయ సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోతురాజు, మండల కార్యదర్శి కె రామారావు, మండల నాయకులు మగ్గన్న, జగన్నాథంతో కలిసి జిల్లా కార్యదర్శి పి అప్పలనరస మాట్లాడుతూ, అరకులోయ ఎన్నికల సభలో నూరు శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న చంద్రబాబు హామీ నేటికీ అమలు కాలేదన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా నూరు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అతి త్వరలో ఇస్తామని ప్రకటనలు చేస్తున్నారే, తప్ప ఎప్పటికీ ఇస్తారనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 100శాతం రిజర్వేషన్ కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం (షెడ్యూల్రూట్ మ్యాప్)ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన సలహా మండలి సమావేశం నిర్వహించి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మెగా డీఎస్సీ నుండి మినహాయించాలని, ఐదో షెడ్యూల్ క్లాసులో ప్రకారంగా నూరు శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసి గవర్నర్‌కు పంపాలని కోరారు. అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వులు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆదివాసులకు చంద్రబాబు వాటికి అనుగుణంగా ప్రకటన చేయకుండా ఏజెన్సీ ప్రాంతాన్ని కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తూ 21 ఒప్పందం చేసుకున్నట్టు పత్రికల్లో వచ్చిందని, ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత ఒప్పందం చేసుకోవడం ఐదో షెడ్యూల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఉందని విమర్శించారు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అరకు ఆర్గనైట్ కాఫీ ఆదివాసి రైతుల శ్రమను అంతర్జాతీయ మార్కెట్లో టాటా కంపెనీకి దోహదం చేసేలా కాఫీ కార్మికుల శ్రమను దోచుకునేలా, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అల్లూరి ఏజెన్సీలో 1000 హెూమ్ స్టే లు ఏర్పాటు చేసి ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు వ్యతిరేకంగా విష సంస్కృతిని వెదజల్లే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఓయో కంపెనీతో హెూం స్టే టూరిజంపై ఒప్పందం చేసుకోవడం ఏజెన్సీ గ్రామాల్లో వ్యభిచార గృహాలకు అనుమతి ఇవ్వడమే అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న 21 ఒప్పందాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేయడం మానేసి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అన్నిటికి రాసి చేస్తున్నారని ఇది ఆదివాసులోనికికే ప్రమాదం తెచ్చిపెడుతుంది అన్నారు.

అనంతగిరిలో భారీ వర్షం

ప్రజాశక్తి -అనంతగిరి: అలపపీడనం ప్రభావ కారణంగా మండలంలోని గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కుండపోతవాన కురుస్తుంది డమ్ముకు, పులుసుమామిడి, లుంగపర్తి, ఓనుకొండ. కడరేవు గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి -పాడేరు :- 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అల్లూరి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు ఉద్యోగులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. మొత్తం జిల్లాలోని 238 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు, జిల్లాస్థాయి అధికారులు, ఇంజనీర్లు, డాక్టర్లు ఉద్యోగులు పోలీసులు, ఉపాధ్యాయులు ఈ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వీరిలో అధికారులు 13 మంది జిల్లా అధికారులు 20 మంది మిగిలిన 25 మంది వివిధ శాఖల అధికారులు ఈ ప్రశంసా పత్రాలను పొందారు.

16 వ సారి అవార్డు అందుకున్న డివిజనల్ పిఆర్ఓ రాములు

పాడేరు : పనిచేసేది ఎక్కడైనా ప్రశంసలు పొందడం ఆయనకు నిత్యకత్యం. విధి నిర్వహణలో అంకిత భావం, పనితీరులో కచ్చితత్వం ఆయనకు అధికారుల మన్ననలు తెచ్చిపెడుతున్నాయి. దీంతో స్వతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తరచుగా ఆయనకు ప్రశంసాపత్రాలు లభిస్తుండడం రివాజుగా మారింది. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో డివిజనల్ పౌర సంబంధాల శాఖ అధి కారిగా ఐటిడిఎ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పండు రాములు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ పౌర సంబంధాల శాఖ అధికారిగా పనిచేస్తున్న రాములు పనితీరును మెచ్చిన ప్రాజెక్టు అధికారి ప్రత్యేకంగా ఐ.టి.డి.ఎ.కార్యాలయానికి డిప్యూటేషన్ పై నియమించు కున్నారు. దీంతో ఐదు సంవత్సరాలు ఆయన ఐ.టి.డి.ఎ. కార్యాలయంలోనే సేవలు అందిస్తూ మధ్య మధ్యలో కొంతకాలం పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పౌర సంబధాల శాఖ అధికారిగా పనిచేసారు.

పెదబయలు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న పివిజి.నాయుడు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డివిజనల్ పిఆర్ఓ రాములు



జెసి అభిషేక్ గౌడ



జిల్లా ఉద్యాన అధికారి బాలకర్ణ



జిల్లా మలేరియా అధికారి తులసి



ఎస్పీ అమిత్ బర్దర్



జిల్లా రెవిన్యూ అధికారి పద్మలత



హెచ్‌సి పివిజి.నాయుడు




పాడేరు సిఐ దీనబంధు



డిఎఫ్ఓ సందీప్ రెడ్డి



ఎఇఇ దుర్గాప్రసాద్



ఐసిడిఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్




కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్-ఎస్‌పిపిసి స్వామి నాయుడు

మారేడుమిల్లి: మండలం నుండి మారేడుమిల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సున్నంపాడు పంచాయతీ కార్యదర్శి కె.సత్యనారాయణ, చట్లవాడ పంచాయతీ కార్యదర్శి కె.గణపతి, సురేష్‌రెడ్డి, బోదులూరు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్, కె.జయప్రకాష్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్, పి.సంజీవ్‌కుమార్ యానిమల్ హస్బెండరీ, యం.రెచల్, టైపిస్టు, పి.శాంతకుమారి, ఎమ్ఎల్‌సిఓ, జి.భాస్కర్ ఎమ్మెల్యే శిరీషదేవి, పిఓ సింహాచలం చేతులమీదుగా అవార్డులు తీసుకున్నారు.



మారేడుమిల్లి : పురస్కారాలు అందుకుంటున్న సిబ్బంది

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



అచ్చియమ్మను సన్మానిస్తున్న సర్పంచ్ దుర్జో



పూర్ణకు సన్మానం చేస్తున్న దశ్యం

ప్రజాశక్తి-సీలేరు: అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని సర్పంచ్ పాంగి దుర్జో కార్యదర్శి పరశురాం పేర్కొన్నారు. జికె వీధి మండలం సీలేరు సచివాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్లాప్‌మిత్ర సభ్యులు చేవ్వేటి అచ్చియమ్మ, పూర్ణలను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పారిశుద్ధ్య పనులు చక్కగా నిర్వర్తించారన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని సిబ్బందిపై ఫిర్యాదు చేస్తా

- ఎంపిపి కారం లక్ష్మి

ప్రజాశక్తి-విఆర్.పురం: మండలంలోని తహశీల్దార్, అటవీశాఖ, వెలుగు కార్యాలయం నుండి మండల ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మీడియా మిత్రులకు కనీసం సమాచారం ఇవ్వలేదని మండల ప్రథమ పౌరురాలు కారం లక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపిపి చాంబర్లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రోటోకాల్ పాటించలేదని కొన్ని కార్యాలయాల్లో వారికి నచ్చిన విధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారని ఇది సరైన పద్ధతి కాదని, సంబంధిత కార్యాలయాల అధికారులపై ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. ఎంపిటిసి పూణెం ప్రదీప్, శ్రీరామగిరి పంచాయతీ సర్పంచ్ పులి సంతోష్, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -సీలేరు: జికెవీధి మండలం సీలేరు సచివాలయంలో సర్పంచ్ పాంగి దుర్జో అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి పరశురాం హాజరయ్యారు. దారకొండలో మండల కేంద్రం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి స్థానిక నాయకులు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రం ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉపసర్పంచ్ వల్లిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ జైలు డి-అడిక్షన్ కేంద్రంలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలోని డి అడిక్షన్ కేంద్రంలో తాత్కాలిక నియామకాలకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కోస్తాంధ్ర ప్రాంతీయ జైళ్ల శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్, అకౌంటెంట్ కమ్ క్లర్క్, మనస్తత్వ వేత్త, సామాజిక కార్యకర్త, నర్సు(పురుష), వార్డ్ బాయ్, పీర్ ఎడ్యుకేటర్ ఒక్కొక్క పోస్టులకు సెప్టెంబరు 15 లోపు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోస్టుకు డిగ్రీ అర్హతతో పాటు మాదక ద్రవ్యాల నిర్మూలన సంస్థలలో మూడేళ్ళు పనిచేసిన అనుభవం, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. అకౌంటెంట్ కమ్ క్లర్కుకు అకౌంట్స్, కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు డిగ్రీపూర్తి చేసి ఉండాలి. మనస్తత్వవేత్త పోస్టుకు రెండేళ్ల అనుభవంతో సైకాలజీ పట్టభద్రులై, ఇంగ్లీషు, ప్రాంతీయ భాషల్లో పరిజ్ఞానం కలిగి ఉండాలని, గుర్తింపు పొందిన డి అడిక్షన్ కౌన్సిలింగ్‌లో సర్టిఫికెట్ ఆఫ్ ట్రైనింగ్ కోర్సు కలిగి ఉన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. నర్సు పోస్టుకు జిఎన్ఎం లేదా బిఎస్సి నర్సింగ్ డిగ్రీతో అర్హత కలిగిన నర్సు ఎంఎస్ఐఎడిఏ నిర్దేశించిన విధంగా ఏజెన్సీ ద్వారా శిక్షణ పొంది ఉండాలి. పీర్ ఎడ్యుకేటర్‌కు అక్షరాస్యతతో పాటు 1 నుంచి 2 ఏళ్ళు నిగ్రహం కలిగిఉండాలి. ఆయా పోస్టులకు 21 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు పూర్తి వివరాలతో రిక్రూట్ మెంట్ చైర్మన్ ఆఫ్ ప్రిజన్స్, కోస్టల్ ఆంధ్ర రేంజ్, గవర్నమెంట్ఆర్ట్స్‌కాలేజీ ఎదురు,హెచ్‌పిసిఎల్ అవుట్‌లెట్ పక్కన, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా-533103కు దరఖాస్తు చేయాలన్నారు.

ప్రతిభకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గిడిజాల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో టెన్త్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన పది మంది విద్యార్థులకు మండల వైస్ ఎంపిపి పొంద్రంకి శ్రీను, వైసిపి మండల ఉపాధ్యక్షులు కోరాడ ముసలినాయుడు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఆరుగురికి తలా రూ.పదివేలు, మరో పది మందికి చెరో రూ.ఐదు వేలు చొప్పున రూ.1.10లక్షల నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. సర్పంచ్ శింగం అప్పలరాజు, మాజీ సర్పంచ్ కోరాడ రాము, శింగం వెంకటరావు,, కోరాడ వైకుంఠం, శింగం రాంబాబు, కంది సోమనాయుడు, రాము పాల్గొన్నారు.

బహుముఖ సేవలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కళింగ్స్ సిస్టర్ శ్రీ దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కళింగ్స్ సిస్టర్శ్రీ జయంతి సందర్భంగా పేద విద్యార్థినులకు దుస్తులు, అనాధ బాలికలకు దగ్గులు, తువ్వాళ్ళు, జివిఎంసి ఎంఎస్‌సి యుపి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన స్టీల్ ప్లేట్లు, ఎస్ఎంఎంఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నిమిత్తం రూ 10 వేలు, లక్ష్మీ పురం జెడ్పి హైస్కూల్ కు మెగా ఫోన్ అందించారు. హైదరాబాద్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు కె వెంకటతేజ, కెవి అపూర్వ వసుంధర పలువురికి దంత పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమంలో టిడిపి యువ నేత గంటా రవి తేజ, ఫౌండేషన్ సభ్యులు సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాసరావు, భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన ద్రోహి పాయం వెంకయ్య'

ప్రజాశక్తి - ఎటపాక : అసత్య ప్రచారాలతో గిరిజన గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న గిరిజన ద్రోహి పాయం వెంకయ్య అని మురుమూరు భూపోరాట కమిటీ ఆరోపించింది. స్థానిక గిరిజనేతర భూమిలో ఆదివాసీ సంఘాల పేరుతో జెండాలు పాతి గిరిజనేతరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిజెపి నాయకుడు పాయం వెంకయ్య చేస్తున్న ప్రచారాన్ని మురుమూరు భూ పోరాట కమిటీ తిప్పికొట్టింది. గిరిజనులకు నష్టం కలిగిన ఏ సందర్భంలోనూ ఆయన స్పందించలేదని కానీ నేడు స్థానికేతర భూస్వాముల భూముల్లో జెండాలు పాతితే కలవరాలు పంచుతూ ప్రెస్మీట్లు కడుతూ ఊరూరా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పలు ఉద్యమాలు చేసిన సమయంలో లేని అభ్యంతరం భూస్వాముల భూముల్లో గిరిజన జెండాలు పాతితే మాత్రం ఏమిటని నిలదీశారు. భూస్వాముల కొమ్ముకాస్తూ స్థానిక గిరిజన,గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని హెచ్చరించారు. మురుమూరు భూ పోరాట కమిటీ కార్యదర్శి సోయంసూరజ్, అధ్యక్షులు పెనుబలి రాజేష్, మురుమూరు సర్పంచ్ పాయం నాగమణి, సోయం వీరయ్య మడకం బొజ్జి, సోయం లక్ష్మణరావు, పూనం రాజులు, కాక శ్రీను, పెనుబల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు సెల్యూట్!

ఊరూవాడా ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు


అనంతగిరిలో జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి: శారదా నికేతన్ పాఠశాల, బాలికల 2, బాలికల 1, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో జెడ్పిటిసి గంగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి. నీలవేణిలు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధుల అడుగుజాడల్లో నడుస్తూ మన హక్కులు, చట్టలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వంటి చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్ రూతు, ఎంపీడీవో ఏ వివి. కుమార్, ఎస్సై శ్రీనివాసరావు, తహసిల్దార్ వీరభద్రచారి, పాఠశాలల హెచ్ఎంలు మంగ. అప్పలస్వామి,.శ్యామ్ సుందర్, సైమన్. శారదా నికేతన్ ప్రిన్సిపాల్. శ్రీదేవి, వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి, గిరిజన సంఘం నాయకుడు ఎస్.నాగులు పాల్గొన్నారు.

జిమాడుగుల: మండలంలో పోలీస్ స్టేషన్ తో పాటు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు , స్థానికులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి పోలీస్ స్టేషన్లో సీఐ వినోద్ బాబు, చింతపల్లి సచివాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత, ప్రాంతీయ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ నీలవేణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ అటవీ అధికారి సూర్య నారాయణ జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత మాట్లాడుతూ భారత్‌ను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలపాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఎస్సై వెంకటేశ్వరరావు, ఎస్ఐ 2 వెంకటరమణ, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజరవళి, వైసిపి నాయకుడు మోరీ రవి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి బస్ స్టాండ్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రీమల రామచంద్రరావు, కంకిపాటి బాబులు. లాకె రమణ పాల్గొన్నారు.

హుకుంపేట:మండల కేంద్రంలో పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు మండల ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్, సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అన్ని మండలాల దైవ సేవకులు జాతీయ జెండాను ఎగరవేస్తూ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ నాయకులు మోజెస్ జేమ్స్, యోహాను రాజారావు, ఫిలిప్పు సమయేలు, డేవిడ్, మోసే, దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు

అరకులోయ: మండలంలోని రవ్వలగూడ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో హెచ్ఎం టి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాపారావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించి నేటికీ 8 దశాబ్దాలు అవుతున్నా ఆదివాసుల అభివృద్ధి అంతంతగా మాత్రమే ఉందని విద్యాపరంగా రాణించినప్పుడే గిరిజన అభివృద్ధి సాధ్యపడు తుందన్నారు. స్వతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఆయా ప్రభుత్వ కార్యాలయంలో, ఆసుపత్రుల్లో ఐసిడిఎస్ కార్యాలయంలో, పీహెచ్సీలో వేడుకలు జరిగాయి. ఎంఈఓ త్రినాథ్ రావు, హెచ్ఎం నాగేశ్వరరావు, హెచ్‌డబ్ల్యు రామ్మూర్తి, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీబీ లక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు ఎల్.మహదేవ్, నాగరాజు పాల్గొన్నారు.


అరకులోయలో జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

డుంబ్రిగుడ: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఆ శాఖ సిబ్బంది జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బి.ఈశ్వరి, తహశీల్దార్ త్రివేణి జండా ఆవిష్కరించారు. కేజీబీవీ, జి టి డబ్ల్యూ గర్ల్స్, గవర్నమెంట్ హైస్కూల్, బాలుర ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఆ పాఠశాల చైర్మన్లు జెండావిష్కరించారు. కేజీబీవీ, బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక మండల ఎంఈఓ 2 బీబీ నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంఈఓ ఎస్.సుందర్రావు, ప్రధాన ఉపాధ్యాయులు సునీత, ప్రభుదాస్, కేజీబీవీ ఎస్ఓ కే భవాని, విబి కృష్ణారావు, వైస్ ఎంపీపీ ఎస్.ఆనంద్, సర్పంచ్ వి.వెంకట్రావు, ఎంపీటీసీ ఎం.గీత, అధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండా

చింతపల్లి : దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగిన వేళ మండల కేంద్రంలోని పట్టు పరిశ్రమ, రోడ్లు, భవనాల శాఖ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగరలేదు. ఆగస్టు 15న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీ. కానీ ఈ రెండు కీలక శాఖల కార్యాలయాల అధికారులు నిర్లక్ష్యంగా కారణంగా నిశ్శబ్దంగా వాతావరణం నెలకొంది. అధికారులు ఉన్నారో లేదో తెలియని పరిస్థితి. ఆర్ అండ్ బి, పట్టు పరిశ్రమల ఉన్నతాధికారుల గైర్హాజరు, నిర్లక్ష్యం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఆయా కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించకపోవడంపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.


చింతపల్లిలో జెండా ఎగరని ప్రభుత్వ కార్యాలయం


హుకుంపేటలో స్వాతంత్ర్య వేడుక జరుపుకోని వెటర్నరీ ఆసుపత్రి

హుకుంపేట: స్థానిక పశు సంవర్ధక శాఖ ప్రభుత్వ వైద్యశాల కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగరవేయకపోవడం పై విమర్శలు వెల్లువెత్తాయి. పశువైద్య అధికారి పాడేరు సిహెచ్ పాఠశాలలోని కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ, తమ కార్యాలయంలో జెండా ఎగురవేయలేదు.


హుకుంపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న ఫెలోషిప్ నాయకులు


డుంబ్రిగుడలో బహుమతులు ఇస్తున్న ఉపాధ్యాయులు

మహనీయుల త్యాగాలు మరువలేనివి

- పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ప్రజాశక్తి- రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే శిరీషదేవి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మరువలేనివన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ కమిటి చైర్మన్ సొళ్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్, డిఎఫ్ఓ రవీంద్రధామ, రంపచోడవరం సబ్ డివిజ నల్ పోలీస్అధికారి సాయిప్రశాంత్ హాజరయ్యారు. పలువురికి ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో.
సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ శుభంనొక్వల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ తహశీల్దార్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు: జికె వీధి మండలం సీలేరు పోలీస్‌స్టేషన్లో సిఆర్‌పిఎఫ్ డిఎస్పి అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శంకరరావు, హైస్కూల్‌లో నాగభూషణం, బాలికల ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ నాగశకుంతల, విద్యా కమిటి చైర్మన్ ప్రభాస్, డిఎవి పాఠశాల ఎల్ఎంసి చైర్మన్ ఎపిజెన్‌కో ఎస్సీ సివిల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, చింతపల్లి క్యాంపులో యూపి స్కూల్లో ఉపాధ్యాయులు భగీరథ, స్థానిక యుపి స్కూల్ కాన్వెంట్ ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక పిహెచ్‌సిలో వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌వల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుర్జో , కార్యదర్శి పరశరాం జాతీయ పతాకాలు ఎగరవేసి గౌరవవందనం స్వీకరించారు. జెడ్‌పి హైస్కూల్ క్రీడామైదానంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద యూత్‌జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు హెచ్ఎంలు, ప్రిన్సిపల్ పంపిణీ చేశారు. పంచాయతీ గుమస్తా ప్రకాష్ వెల్ఫేర్ అసిస్టెంట్ కుమారికి కార్యదర్శి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కుటమినాయకులు పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్. కె.రత్నమాణిక్యం పతాకావిష్కరణ చేశారు. పలుపోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, సీనియర్ అధ్యాపకులు వెంకటరావు పాల్గొన్నారు.

విఆర్‌పురం: ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కారం లక్ష్మి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్‌పిటిసి వల్ల రంగారెడ్డి ఉన్నారు. రేఖపల్లి సచివాలయంలో సర్పంచ్ పూనం సరోజిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎంపిటిసిలు పూనం ప్రదీప్‌కుమార్, బంధం విజయలక్ష్మి, సిపిఎం నాయకులు, మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ ఉపసర్పంచ్ లక్ష్మణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవాలు నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్యనారాయణ, జడ్డంగి, రాజవొమ్మంగి పోలీసుస్టేషన్‌లో సిఐ గౌరీశంకర్, రేంజర్, ఐసిడిస్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలో ప్రభుత్వపాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలోఎంపిపి లలితకుమారి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ జెడ్‌పిటిసి బాలాజీ, వైస్ ఎంపిపి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలాజీ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. పలు పాఠశాలలు, కార్యాలయాల్లో పతాకావిష్కరణ నిర్వహించారు.

గంగవరం: మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండగ ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కలుమలక్కమ్మ, ఎక్స్ ఎంపిపి తీగల ప్రభ, టిడిపి మండల అధ్యక్షులు బూరు బాబు, జనసేన అధ్యక్షులు రంజాన్ సిద్దు, ఎస్సై వెంకటేష్, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలానికి సంబంధించిన అధికారులు తహశీల్దార్ శ్రీనివాస్, ఎపిఒ ప్రకాష్ ఉత్తమసేవ పురస్కారాలను అందుకున్నారు.

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆనంద్ పతాకావిష్కరణ చేశారు. సచివాలయం, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్లో స్వతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బాప్నుదొర జెడ్‌పిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: ఎంపిపి బడుగు రమేష్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రసాదరావుతో కలిసి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

దేవీపట్నం : మండలంలో ఎంపిడిఓ కార్యాలయం ఎంపిపి కుంజం మురళి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిడిఓ సాల్మన్‌రాజు ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు, డిప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో పాఠశాలలు కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఎటపాక: ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్సాహంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎటపాక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి శివకామేశ్వరి పతాకావిష్కరణ చేశారు. డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఎస్. రాజేష్, వైస్ ప్రిన్సిపల్ హతిరామ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.


రంపచోడవరం: జాతీయపతాకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి


సీలేరు: బాలికల ఆశ్రమ పాఠశాలలో పతాకావిష్కరణ చేస్తున్న ఇన్‌చార్జి నాగశకుంతల


రాజఒమ్మంగి : పోలీస్‌స్టేషన్‌లో పతాక ఆవిష్కరణ చేస్తున్న సిఐ గౌరీశంకర్


మారేడుమిల్లి : పతాకావిష్కరణ చేస్తున్న ఎంపిపి లలితకుమారి


గంగవరం : పతకావిష్కరణ చేస్తున్న పోలీస్ సిబ్బంది


చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా వందనం


దేవీపట్నం : ఎంపిడిఓ కార్యాలయంలో జెండా వందనం


కొయ్యూరు : ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం


విఆర్‌పురం: జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిపి కారం లక్ష్మి


వై.రామవరం : పతాకావిష్కరణ చేస్తున్న ఎంపిపి ఆనంద్


ఎటపాక : ఎంపిడిఓ కార్యాలయంలో పతాకావిష్కరణ